## వైకుంఠ ఏకాదశి సందర్భంగా

# నందలూరులో ట్రాఫిక్ డైవర్షన్

నందలూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త:



వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తెల్లవారుజాము నుండి నందలూరు పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేయనున్నట్లు ఎస్.ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొత్తపి, చెన్నయ్యగారి పల్లి, లేబాక గ్రామాల వైపు నుంచి నందలూరు టౌన్‌కు వచ్చే ప్రజలు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం వైపు రాకుండా ఈదరపల్లి, దుర్గాపురం మార్గాల మీదుగా పట్టణంలోకి ప్రవేశించాలని సూచించారు. శ్రీ సౌమ్యనాథ స్వామి దర్శనార్థం వచ్చే భక్తులు నందలూరు హరిజనవాడ సమీపంలోని పార్కింగ్ ప్రదేశంలో వాహనాలను నిలిపి ఆలయానికి కాలి నడకన రావాలని తెలిపారు. అలాగే నందలూరు వైపు నుంచి వచ్చే భక్తులు షాది ఖానా వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్‌లో వాహనాలు నిలిపి ఆలయానికి కాలినడకన వెళ్లాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నందలూరు మండల పుర ప్రజలు, నాయకులు, భక్తాదులు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
సోమవారం 29 డిసెంబర్ 2025

# జేఏసీ పిలుపుతో శాంతి ర్యాలీ

రాయచోటి డిసెంబర్ 28( ప్రభాతవార్త )




రాయచోటిలో జేఏసీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించి అనంతరం రాయచోటిలో వై జంక్షన్లో ఉన్న శివాలయం దగ్గర జేఏసీ నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు, ప్రజలు మదనపల్లి వద్దు రాయచోటి ముద్దు అంటూ ప్లే కార్డులు చేతబట్టి వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. వీరికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ: ప్రజలు శాంతంగా ఉండాలని ఎవరు ఎలాంటి అఘాయిత్యానికి పాల్పడవద్దని, జిల్లా కేంద్రం రాయచోటే కొనసాగుతుందని, రాయచోటి జిల్లానే కేంద్రం అని అంతవరకు శాంతియుతంగా ఉండాలని, ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని ప్రజలను కోరారు. త్వరలో స్పష్టత వస్తుందన్నారు.

# రాయచోటిని జిల్లా కేంద్రం కొనసాగించాలంటూ భారీ నిరసన ర్యాలీ






రాయచోటి టౌన్ డిసెంబర్ 28 ప్రభాతవార్త

రాయచోటి జిల్లా కేంద్రం కొనసాగించాలంటూ రాయచోటి పట్టణంలో ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సంఘీభావం తెలిపి,ర్యాలీలో పాల్గొన్న నియోజకవర్గ టిడిపి నాయకులు డా.మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మోర్యా రెడ్డి ఈ ర్యాలీ శివాలయం కూడలి నుంచి కర్నూల్ చిత్తూరు జాతీయ రహదారిపై నేతాజీ కూడలి వరకు కొనసాగినది ర్యాలీకి బారీగా జేఏసీ, రాజకీయ, ఎన్జీవోస్, ఉపాధ్యాయ, యువజన సంఘాలు, మదనపల్లి వద్దు రాయచోటి ముద్దు అనే నినాదాలతో మార్మోగిన రాయచోటి పట్టణం. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టి రాయచోటిని జిల్లా కేంద్రంలో కొనసాగించాలంటూ ఆందోళనకారుల డిమాండ్ చేశారు. ప్రభుత్వం పునరాలోచించే వరకు ఆందోళనలను కొనసాగిస్తామంటూ నినాదాలు చేసిన రాయచోటి నియోజకవర్గ జేఏసీ కమిటీ సభ్యులు మరియు వివిధ సంఘాల నాయకులు. కార్యకర్తలు అభిమానులు రాయచోటి పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజధానికి చేరిన మూడుముక్కలాట

### అధిష్టానం ఆదేశాలతో అమరావతికి నేతలు

### ఇప్పటికే రాజధానిలో జిల్లా కలెక్టర్ మకాం

రాజంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా పంచాయతీ రాజధానికి చేరింది. మూడు ముక్కలాట పై చర్చించేందుకు అమరావతికి రావాలని పార్టీ ముఖ్య నాయకులకు ఆదేశాలు అందాయి. ఈమేరకు టిడిపి జిల్లా అధ్యక్షుడు సువాసి ప్రసాద్ బాబు, రాజంపేట టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్రాజు, రైల్వేకోడూరు ఇన్చార్జ్ రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్లు ఆదివారం బయలుదేరి వెళ్లారు. ఇప్పటికే సీఎంఓ ఆదేశాలతో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాజధానిలో ఉన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి కూడా రాజధాని లోనే ఉన్నారు. అయోధ్య పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదివారం రాత్రి విజయవాడ చేరుకుంటారు. పార్టీ ముఖ్య నేతలతో సీఎం నేటి రాత్రి లేదా రేపు చర్చిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అన్నమయ్య జిల్లాలోని మూడు నియోజకవర్గాలను మూడు జిల్లాల పరిధిలోకి విలీనం చేయడంపై నేతలు అభిప్రాయాలను మరొకసారి తెలుసుకుంటారా లేక నిర్ణయం జరిగిపోయిందని బుజ్జగించి పంపుతారా అన్నది వేచి చూడాల్సి ఉంది. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం ప్రకారం శనివారం జరిగిన సమీక్షలో అన్నమయ్య జిల్లా భవితవ్యం పై దాదాపు నిర్ణయం జరిగిపోయిందని తెలుస్తోంది. ప్రభుత్వం ఎవరిని నొప్పించకుండా ఉండేందుకే మూడు నియోజకవర్గాలను మూడు జిల్లాలలోకి విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ప్రజల భద్రతకు విజిబుల్ పోలీసింగ్



కడప క్రైం, డిసెంబరు 28, ప్రభాతవార్త:

జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిరంతరం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**నేర నియంత్రణపై కఠిన చర్యలు:** అనుమానాస్పద వాహనాలను క్షుణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన :** ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచించారు.

**రోడ్డు భద్రతకు ప్రాధాన్యత :** రహదారి ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్నారు. భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు, ప్రజల మధ్య ఉంటూ వారికి రక్షణ కల్పిస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## మాలధారణ భక్తులు భక్తి శ్రద్ధలతో గోవింద భజనలు..

సుండుపల్లె, డిసెంబర్ 28, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మడితాడు పంచాయతీ నాయునివారిపల్లెలో మాలధారణ భక్తులు భక్తిశ్రద్ధలతో గోవింద భజనలు నిర్వహించారు.శనివారం రాత్రి సుండుపల్లెలోని సీతారామ ఏజెన్సీస్ నిర్వాహకులు, గోవింద మాలధారణ భక్తుడు కేశవ నాయుడు, ఆయన సోదరుడు శ్రీకన్న నాయుడు కుటుంబ సభ్యులు తమ స్వగ్రామమైన నాయునివారిపల్లెలోని రామాలయంలో సీతా–రామ–లక్ష్మణ–ఆంజనేయ స్వాముల ఉత్సవ మూర్తులకు అభిషేక పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు.భజనలలో భాగంగా వెంకటేశ్వర స్వామి చిత్రపటం, సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాముల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై కొలువు దీర్చి పూలమాలలతో అలంకరించారు. అనంతరం కలశ స్థాపన, వినాయక పూజలు నిర్వహించి భజనలు ప్రారంభించారు.ఈ సందర్భంగా గోవిందులు, అయ్యప్ప గురుస్వాములు, మాలధారణ భక్తులు స్వామి అమ్మవార్ల మహిమలను కీర్తిస్తూ భక్తిగీతాలు ఆలపించారు. భజనల అనంతరం పలువురు గురుస్వాములను పూజ నిర్వాహకులు కేశవ నాయుడు, శ్రీకన్న నాయుడు కుటుంబ సభ్యులు శాలువాలతో సన్మానించారు. భజనలకు హాజరైన భక్తులు, గ్రామస్థులకు అల్పాహార ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.

## హిందు సమ్మేళన కార్యక్రమం విజయ వంతం..

సుండుపల్లి, డిసెంబర్ 28,ప్రభాతవార్త :



మండల పెద్దినేని కాల్వ గ్రామ పంచాయతీ గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ కస్తూరమ్మ అమ్మ వారి సన్నిధిలో హిందూ సమ్మేళనం కార్యక్రమనికి ముఖ్య అతిధి గా శ్రీ చిదానంద గిరి స్వామి 9ప్రధాన వక్త బానుప్రకాష్ (జిల్లా కార్య వాహ )సభలో చైతన్య వంతమైన సందేశాలు అందించారు, ఈ కార్యక్రమనికి దాదాపు 200 మంది హిందూ బంధువులుమాసి రెడ్డి గారి పల్లి గ్రామ పంచాయతీ, ముదుంపాడు గ్రామ పంచాయతీ, రాయవరం గ్రామ పంచాయతీల నుంచి వచ్చారు,

# సంతృప్తికరంగా సాగిన ఏడాది పాలన

పులివెందుల, డిసెంబర్ 28 , ప్రభాత వార్త :



గడిచిన ఏడాది పాలనలో పూర్తి సంతృప్తికరంగా సాగిందనీ ముఖ్యంగా రాజకీయంగా వ్యవసాయ రంగంలోను ,సామాజిక సమస్యల పరిష్కారం చేయడంలోనూ సంతృప్తిగా ఉందని, తాను ఏ సమస్యపై పోరాటానికి స్టేట్మెంట్ ఇచ్చిన వెంటనే వైసిపి నాయకులు భయంతో స్పందిస్తూ పరిష్కరిస్తున్నారని ఎవరు చేసినా ప్రజలకు న్యాయం జరగడమే నాకు కావాలని పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయం నందు ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ లో జరిగిన సాగునీటి ఎన్నికల్లో 32 స్థానాలు గెలవడం తో పాటు హెచ్.ఎల్.సి చైర్మన్ గా మా సోదరుడు జోగిరెడ్డి ఎన్నిక కావడం జూన్ లో జరిగిన జడ్పీటిసి ఉప ఎన్నికల్లో వైసీపీ డిపాజిట్ కోల్పోవడం టిడిపి విజయం సాధించడం రాజకీయంగా సంతృప్తికరంగా ఉందని ఇక వ్యవసాయ రంగానికి వస్తే జడ్పీటీసీ సూపర్ ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం ఆరు గ్రామాలను సస్యశ్యామలం చేయడానికి ఉపయోగపడే ఎర్రబెల్లి చెరువుకు ఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా నీటిని నింపామని ప్రస్తుతం చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కడ చూసినా 40 అడుగుల్లోని సాగునీరు అందుబాటులోకి వచ్చిందన్నారు. వేముల మండలం కేకే కొట్టాల వద్ద టైలింగ్ పాండ్ వల్ల ఇబ్బంది పడుతుంటే కలెక్టర్ ద్వారా యూసిఐఎల్ అధికారులను ఒప్పించి వచ్చే ఏడాది మార్చి నెలలోపు భూములకు నష్టపరిహారం చెల్లిస్తూ ఉద్యోగ కల్పన చేయడంతో పాటు గ్రామస్తులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పులివెందుల పట్టణానికి సమీపంలో నివాసాల ఏర్పాటు చేయడం కోసం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ ఏడాది పాలనలో సంతృప్తికరంగా రాజకీయ వ్యవసాయరంగా సామాజిక సమస్యల పరిష్కారంలో సంతృప్తిని సాధించామన్నారు. వేంపల్లిలో ఆగిన రోడ్డు పనులు కూడా సంబంధిత కాంట్రాక్టర్ ను ఒప్పించి ప్రారంభించామ న్నారు .వచ్చే 2026 వ సంవత్సరంల ఇంతకన్నా రెట్టింపుగా పనిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ , లింగాల మండల ఇంచార్జ్ దేవి రెడ్డి సంజీవరెడ్డి అంబకపల్లి మునయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవతకు తోడ్పాటు నందిస్తా

పులివెందుల, డిసెంబర్ 28 , ప్రభాత వార్త :




మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కు తోడ్పాటు నందిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్ అన్నారు. పులివెందులలో ఆదివారం మానవతా సంస్థ అధ్యక్షులు జి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు. మానవతా తోడ్పాటు, విద్యాధరి సంస్థల పేరుతోనే తాను ఎదిగినట్లు ఆయన చెప్పారు. తాను మానవతా సంస్థ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ,భాను ప్రకాష్ తో పాటు జిల్లా కౌన్సిల్ సభ్యులు చెవ్వా కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా సమావేశాలకు కానీ, ఇతర మానవతా కార్యక్రమాలకు తన వాహనమును సమకూ రుస్తానని తెలిపారు. గౌరవ అతిథి రిటైర్డ్ ఎంఈఓ డి సదాశివరెడ్డి , సంస్థ చైర్మన్ డి వి కొండారెడ్డి , కౌన్సిల్ సభ్యులు చెవ్వా కృష్ణారెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు జి చంద్రశేఖర్ రెడ్డి, ఎం.వి శేషయ్య మాట్లాడుతూ మానవతా ఇదివరకు చేపట్టిన కార్యక్రమాలు తీరుతున్నల గురించి వివరించారు. పులివెందల మానవతా సంస్థ అనిల్ అనే అంద యువకునికి వైద్య నిమిత్తమై రూ 5వేల ఆర్థిక సహాయం చెక్కును అందించడం జరిగింది. జిల్లా కౌన్సిల్ సభ్యులు చెవ్వా కృష్ణారెడ్డి వ్యక్తిగతంగా 1000 రూపాయలు అందజేశారు. మానవత సమావేశంలో మానవతా సభ్యులు రాఘవరెడ్డి, లక్ష్మీనారాయణ, రాజేశ్వర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. సమావేశానికి హాజరైన సభ్యులకు అల్పాహారాన్ని రిటైర్డ్ ఎంఈఓ దేవి రెడ్డి సదాశివారెడ్డి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలువురు మానవతా సభ్యులు పాల్గొన్నారు.

# హిందూ ఐక్యవేదిక సమ్మేళనం విజయవంతం





పులివెందుల, డిసెంబర్ 28, ప్రభాతవార్త :

పులివెందులలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన హిందువుల సమ్మేళన కార్యక్రమం విజయవంతం అయింది. హిందువుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పుర వీధుల్లో హిందువులు నిర్వహించిన బైక్ ర్యాలీ కనుల విందుగా సాగింది. హిందూ ఐక్యవేదిక సమ్మేళనానికి ముఖ్య విశిష్టతగా కృష్ణా జిల్లాకు చెందిన కేసరపల్లి లోని భువనేశ్వరి పీఠం పీఠాధిపతి కమలానంద భారతి విచ్చేశారు. స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఆదివారం సర్వ హిందూ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. అంతకు మునుపు జై భారత్, హిందువుల ఐక్యత వర్ధిల్లాలి, జైశ్రీరామ్ అంటూ పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నపిల్లల నృత్యాలు, మహిళల కోలాటం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వక్తలు హిందువులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో సెక్యులరిజం వలన హిందువులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దోపిడీల గురించి, హిందువుల పై జరుగుతున్న దాడుల గురించి వివరించారు. హిందువులంతా ఏకమై ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.

### హైందవ ధర్మంతోనే నైతికత ఆత్మజ్ఞానం సాధ్యం

హిందూ ఐక్యవేదిక సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణాజిల్లా కేసరపల్లిలోని భువనేశ్వరి పీఠం పీఠాధిపతి కమలానంద భారతి మాట్లాడుతూ హైందవ ధర్మంతోనే నైతికత ఆత్మజ్ఞానం సాధ్యం అని సనాతన హైందవ ధర్మం చాలా గొప్పదని, అతి ప్రాచీనమైన దని వివరించారు. హిందూ ధర్మ గొప్పతనాన్ని, విశిష్టతను మరియు హిందూ దేవాలయా ల ప్రాముఖ్యతను వివరించా రు. సెక్యులరిజం పేరుతో కొందరు మతోన్మాదులు సనాతన హైందవ ధర్మాన్ని మరియు హిందువులను నాశనం చేయడానికి చూస్తున్నారని, వారి నుంచి మనల్ని మాత్రమే కాకుండా మన దేశాన్ని కూడా కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో హిందువులు ఉన్న ఒకే ఒక్క దేశం భారతదేశం అని, మన దేశ చరిత్రను గురించి మరియు ఈ పుణ్యభూమిపై అవతరించిన మహానుభావుల గురించి గొప్పగా వివరించారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. తర్వాత హిం దూ ధర్మ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్న వారికి సన్మానం చేసి జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల హిందూ ఐక్యవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం

# పెన్షనర్లు ఏకతాటిపై పోరాడాలి

### 72 ఏళ్ల పెన్షనర్లకు ఘన సన్మానం

రాజంపేట, డిసెంబర్ 28 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్లు అంతా ఏకతాటిపై పోరాటం చేయాలని రాష్ట్ర పెన్షనర్ల సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ రామ్మూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం స్థాని తోట కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ సమావేశం జరిగింది. సమావేశంలో 180 మంద రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అందులో దాదాపు 60 మందికి 72 సంవత్సరాలు నిండిన రిటైర్డ్ పెన్షనర్స్ కు సన్మానం జరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ రామ్మూర్తి జనరల్ సెక్రెటరీ శంకర్ మాట్లాడుతూ ఫ్ధ రావలసిన ఆర్థిక ప్రయోజనాల కోసం అందరూ సంఘటితంగా పోరాడాలి అన్నారు. సమావేశంలో తిరుపతి జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ గోపాల్ , రాజంపేట మండలం శాఖ మండల అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు పివి రమణ, రాజంపేట గౌరవ అధ్యక్షులు ఎల్. శ్రీనివాసులు, రాజంపేట శాఖ సెక్రెటరీ ఈ.ఉమామహేశ్వర్, కార్య వర్గ సభ్యులు సుబనరసయ , రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



సన్మానం అందుకున్న విశ్రాంత పెన్షనర్లు

# ఓబులవారిపల్లెలో పడకేసిన పారిశుధ్యం....

### డ్రైనేజీ కాలువ లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు

### తాగునీటి మురికి నీటితో కలుషితం కావడంతో అంటువ్యాధులు ప్రభులే అవకాశాలు

ఓబులవారిపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఓబులవారిపల్లి లో పారిశుధ్యం పడకేసిందని పిలుస్తోంది అటు డ్రైనేజీ కాలువ లేక రోడ్డుపైకి నీరు రావడం. మరో ప్రక్క డ్రైనేజీ కాలువలోనే నీటి పైప్లైన్ ఉండడం తాగునీటి కలుషితం కావడం పలు అంశాలపై ప్రజలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఓబులవారిపల్లిలో అప్రశుభ్రత తారస్థాయికి చేరిందని విమర్శలు లేకపోలేదు ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్థానిక సర్పంచ్ చొరవ తీసుకొని ప్రజల అవసరాలు మేరకు ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు పంచాయతీ పరిపాలన సౌలభ్యం గాడి తప్పిందని అలాగే అధికారులు ప్రేక్షక పాత్రలో నిమగ్నమై ఉన్నారని గుసగుసలు వినపడుతున్నాయి అంతేకాకుండా ప్రతినిత్యం ప్రజలు రామాలయం ఆంజనేయస్వామి దేవాలయం వద్దకు వచ్చి పూజలు చేసుకుని. తీవ్ర అసౌకర్యంగా ఈ రోడ్డు మారిందని పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు అయ్యప్ప స్వాములు పలువురు కూడా ఆ గుడి వద్ద సేదతీరే వారు కానీ మురుగునీరు బయటకు రావడంతో ఆ దేవాలయాలకు వచ్చేవారు కూడా కనుమరుగుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మండల స్థాయి అధికారులు ఎంపీడీవో నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించకుండా ప్రజా పాలనపై దృష్టి సాధించి గ్రామాలలో అపరశుభ్రత లేకుండా ముఖ్యంగా ఓబులవారిపల్లి మర్రిచెట్టు వద్ద ఉన్న అపరశుభ్రతను తొలగించి. డ్రైనేజీ కాలువలను మరమ్మతులు చేయించి ఎక్కడ మురుగునీరు నిలబడకుండా తగిలి జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.





## పనిభారం పెంచాలనే ఆలోచన విరమించాలి

వేంపల్లె: డిసెంబర్:28 ప్రభాతవార్త




కార్మిక ఉద్యోగుల వేతనాలు పెంచాలని కోరితే, వీటిని పట్టించుకోకుండా పనిభారం పెంచాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐటియూసి నేతలు బాదుల్లా, రామాంజనేయులు డిమాండ్ చేశారు. వచ్చేనెల 25, 26,27 తేదిల్లో కడపలో జరిగే జిల్లా మహాసభలకు సంబంధించి కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూంటే భవిష్యత్ తరాలకు తీవ్ర నష్టం జరిగి ఏమి మిగలదన్నారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను సమూలంగా మారుస్తూ పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. అంతేకాకుండా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం ప్రకారం బెనిఫిట్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మం, బాలాజీ, నాగేశ్వరరావు, ఫక్రుద్దీన్, రత్నమయ్య, బాబ్జాన్, మల్లేష్, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి చేయూత నివ్వాలి

వేంపల్లె:డిసెంబర్:28:(ప్రభాత వార్త)



ఆపదలో ఉన్న వారికి చేయూత నివ్వడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని వేంపల్లి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. ఆదివారం ఉదయం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి సమీపంలో ఓ మతిస్థిమితం లేని, నడవలేని, అపస్మారక స్థితిలో ఉన్న ఓ మనిషిని గుర్తించి మానవతా సభ్యులు మానవత్వంతో ఆదరించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు చల్లా బాలాజీ, సుభాష్ సహాయంతో డాక్టర్ యోగీశ్వర బాబు ప్రభుత్వ ఆసుపత్రిలో తక్షణమే వైద్య చికిత్స చేయించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి చేయూత నివ్వడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ భవిష్యత్తులో ఇటువంటి అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు.

## 30న మండల సాధారణ సర్వసభ్య సమావేశం

మైదుకూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:

మైదుకూరు మండల సాధారణ సర్వసభ్య సమావేశం 30వ తేదీ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరగనుంది. కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక వర్గ సభ్యులు మరియు సంబంధిత సభ్యులందరూ సర్వసభ్య సమావేశానికి తప్పక హాజరు కావాలని సంబంధిత అధికారులు అందరూ అవసరమైన అన్ని ప్రగతి నివేదికలు ద్వారా హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అందరూ తమ తమ శాఖకు సంబంధించిన వివరణతో తప్పనిసరిగా హాజరుకావాలని సహాయకమైన కారణం లేకుండా గైర్హాజరైన వారిపై తగు క్రమశిక్షణ చర్యలు నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదించబడుతుందని మీడియాకు తెలిపారు.

## సి. ప్రభావతికి డాక్టరేట్ ప్రధానం

పులివెందుల,డిసెంబర్ 28 ,ప్రభాత వార్త :



స్థానిక పులివెందుల జెఎన్‌టియుఎ ఇంజనీరింగ్ కళాశాల పులివెందులలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిరవహిస్తున్న సి. ప్రభావతి కి చెన్నై లోని వెల్స్ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. మొబైల్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అప్లికేషన్ అనే అంశమ్ పైనా డాక్టర్ ఎస్. మీరా మార్గదర్శకత్వంలో పరిశోధనల పూర్తి చేశారు. మొబైల్ ఐటీ నెట్‌వర్క్ లో శక్తి వినియోగాన్ని తగ్గిస్తాయని అలాగే పనితీరు మెరుగుపరిచే విధంగా ఈ రీసెర్చ్ ప్రదాన్యతను సంతరించుకుందన్నారు. ఈ సంధర్భంగా డాక్టర్ సి.ప్రభావతిని కళాశాల సిబ్బంది, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## హక్కుల సాధన కోసం ఎంతవరకైనా పోరాడుతాం

కడప, డిసెంబర్ 28, ప్రభాతవార్త



ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న గాండ్ల తెలుపుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయి ఆంధ్రప్రదేశ్లో ఉన్న అన్ని ప్రధాన ఆలయాల్లో గాండ్ల తెలుకులకు పాలకమండలి చైర్మన్ పదవులు డైరెక్టర్ పదవులు ఇచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో ఇవ్వా ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కలకట విజయభాస్కర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య , ఫౌండర్ గిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముక్కెర హరినాథ్ ట్రెజరర్ యాదాటి శివప్రసాద్ ఏజిటియు పిఎస్ఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు సిగిచర్ల నాగరాజు జిల్లా గౌరవఅధ్యక్షులు కొన్నెపల్లి శ్రీనివాసులు రాష్ట్ర కోశాధికారి వీరపు లక్ష్మీపతితో పాటు పెద్ద ఎత్తున గాండ్ల తెలుగుల సంక్షేమ సంఘం నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం సమైక్యంగా పోరాడుదాం



పులివెందుల , డిసెంబర్ 28 , ప్రభాత వార్త :

సమస్యలు పరిష్కారం కోసం సమైక్యంగా పోరాడదామని పులివెందుల తాలూకా ఈడిగ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొండయ్య గౌడ్ అన్నారు. ఆదివారం పులివెందుల పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి కళ్యాణమండపంలో గౌడ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఈడిగా గౌడ సంఘ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. గౌడ సంఘ బలోపేతానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. సంఘం తరఫున పలు సేవా కార్యక్రమాలను 2026వ సంవత్సరంలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే సంఘం తరఫున ఎవరైనా బీద కులస్తులకు బాగా కష్టపడిన చదివిన విద్యార్థులకు ఆర్థిక సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూర్యనారాయణ గౌడ్ గౌరవ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య గౌడ్. గౌరవ సలహాదారులు మురళి నాథ్ గౌడ్ ఉప ప్రధాన కార్యదర్శి ముని ప్రసాద్ గౌడ్ ప్రచార కార్యదర్శి జయ కృష్ణ గౌడ్ మురళీమోహన్ గౌడ్. రంగా గౌడ్ సురేంద్ర గౌడ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

రాజుపాలెం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:



మండల పరిధిలోని టంగుటూరు రహదారిలో ఆదివారం రాత్రి మోటార్ బైక్ ఆర్.టి.సి బస్సు ఎదురెదురుగా ఢీ కొండంతో మోటర్ బైక్ నడుపుతున్న యువకుడు నూర్ భాషా (22) మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే కొర్రపాడు గ్రామానికి చెందిన మృతుడు నూర్ భాషా మోటార్ బైక్ పై టంగుటూరు వైపు వెళ్తూ ఉండగా ఎదురుగా వస్తున్న ఆర్టిసి బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినది. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ కత్తి వెంకటరమణ తెలిపారు.

## శ్రీవారి ఆలయంలో రెండు రోజుల పాటు ముక్కోటి వైకుంఠ ద్వార దర్శనం

బద్వేలు అర్బన్, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):



ముక్కోటి పర్వదినం పురస్కరించుకుని నెల్లూరు రోడ్డులో వెలసి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం ఈ నెల 30,31 రెండు రోజుల పాటు స్వామివారి దర్శనం ఉంటుందని ఈవో ఎస్.రామలింగారెడ్డి , ఆలయ అర్చకులు రమేష్ శర్మ తెలియజేశారు. బద్వేలు పట్టణ పరిసర ప్రాంతాలలోని భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఏలాంటి ఆటంకాలు లేకుండా స్వామివారిని దర్శించుకునేందుకు ముమ్మర ఏర్పాట్లను గత రెండు రోజుల నుంచి నిర్వహించారు. ఇందులో భాగంగా 30వ తేది మంగళవారం 2 గంటలకు విశ్వక్సేనాపుణ్యాహ వచనం, స్వామివారి సాలగ్రామాల అభిషేకం, 3 గంటలకు గోపూజ, 3.30 గంటలకు ఉత్తర ద్వారం, 4 గంటలకు స్వామివారి తులాభారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గంటలకు స్వామివారి గ్రామోత్సవం వెంట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు . 31వ తేది యదావిధిగా స్వామివారు ఉత్తర ద్వార దర్శనం ఇవ్వనున్నట్లు ఈవో తెలిపారు. కావున భక్తులు విరివిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామి ఆశీస్సులు పొందగలరని తెలిపారు. అలాగే దతలు మరియు భక్తులకు స్వామివారి లడ్డు ప్రసాదం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముక్కోటి ఏకాదశి పర్వదినంలో భక్తులు పాల్గొని జయపద్రం చేయాలి: నెల్లూరు రోడ్డులో వెలసి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్వహించే ముక్కోటి పర్వదినంలో పలువురు భక్తులు పాల్గొని జయప్రదం చేయాలి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయశాఖామంత్రి ఆనం నారాయణరెడ్డి, ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డి, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి ,ఎమ్మెల్యే సుధ, ప్రత్యేక అతిథులుగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ ఇన్‌చార్జి రితేష్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఎస్పీ, ఆర్డీవో తహశీల్దార్లు, కమిషనర్, సీఐ,ఎస్ఐలతో పాటు వివిద శాఖాధికారులు పాల్గొనడం జరుగుతుందన్నారు. కావున ముక్కోటి ఏకాదశి వేడుకలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

## మానవత మండల ఆత్మీయ సమావేశం..



సుండుపల్లె, డిసెంబర్ 28,ప్రభాతవార్త :

సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు కార్యవర్గాలు, సభ్యులందరూ సమన్వయంతో సహకరించాలని మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి సూచించారు. ఆదివారం సుండుపల్లె మండల కేంద్రంలోని ప్రాథమిక తెలుగు పాఠశాల ఆవరణలో నిర్వహించిన మానవతా సుండుపల్లె మండల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మానవతా సుండుపల్లె క్యాలెండర్‌నుఆవిష్కరించారు. ప్రతి ఏడాది సంస్థ సభ్యత్వాలను పెంచుతూ, సేవా కార్యక్రమాలతో పాటు ఆత్మీయ, నైతిక సహకార కార్యక్రమాలు కూడా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో భాగంగా, మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో మానవతా సంస్థ కార్యవర్గ ప్రతినిధులు, సభ్యులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హత్యలకు సలహాలు ఇవ్వడం మీకే తెలుసు

పులివెందుల డిసెంబర్ 28 , ప్రభాతవార్త :



హత్యలకు సలహాలు ఇవ్వడం మీకు తెలుసునని అభివృద్ధి చేయడం బీటెక్ రవికి తెలుసు అని టిడిపి సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 ఏళ్లుగా పులివెందులను దాహంతో మాడ్చిన మీకు జల జీవన్ ద్వారా ఇంటిఇంటికి త్రాగు నీరు ఇచ్చే బీటెక్ రవి ని విమర్శించే స్థాయి మీకు ఎక్కడిది అని ప్రశ్నించారు. మేము సలహాలు ఇస్తాం సలహాలు తీసుకోం అని ప్రగల్భాలు పలుకుతున్న పులివెందుల వైసీపీ నాయకులకు అసలు సలహాలు ఇచ్చేంత సీన్ ఉందా? మీరు ఇచ్చే సలహాలు అంత గొప్పవైతే, గత 40 ఏళ్లుగా పులివెందుల మీ గుప్పిట్లోనే ఉన్నా ప్రజలకు ఇంకా తాగునీటి కష్టాలు ఎందుకు ఉన్నాయనీ ప్రశ్నించారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఒకటి గుర్తుంచుకోవాలి అని బీటెక్ రవిని ఇక్కడి ప్రజలు గెలిపించక పోయినా, ఈ గడ్డపై మమకారంతో ప్రత్యేక శ్రద్ధ పెట్టి, జలజీవన్ మిషన్ నిధులు రప్పించి పనులు పూర్తి చేయించారనీ త్వరలోనే ప్రతి పల్లెకు సురక్షితమైన నీరు అందబోతోంది అంటే బీటెక్ రవి చిత్తశుద్ధి అని అన్నారు. మీ సలహాలు ఎలాంటివో అందరికీ తెలుసు అని గొడ్డలి పోటును గుండె పోటు అ ని మీ పత్రికలో రాయించే సలహాలు మీవి, వివేకానంద రెడ్డినీ హత్యకు ఎలాం టి స్కెచ్ వేయాలో ఇచ్చే సలహాలు మీవి! అని ఇలాంటి క్రిమినల్ సలహాలు ఇవ్వడంలో మీరు దిట్టలు కావొచ్చు కానీ, అభివృద్ధి చేసే దమ్మున్న బీటెక్ రవి గురించి మాట్లాడే అర్హత మీకు లేద అన్నారు.

## చూపు లేకున్నా ఫుట్‌బాల్ ఆడేస్తోంది!

**ఆ స్టేడియంలో ఫుట్‌బాల్ క్రీడ జరుగుతోంది. అయితే ఆడేవాళ్లు కళ్లకి గంతలు కట్టుకుని ఉన్నారు. అయినా బడుపుగా బంతిని కాళ్లతో తోస్తూ గోల్ దిశగా నడిపిస్తున్నారు. వాళ్లలో ఒకరు.. 26 ఏళ్ల నిర్మా మనుభాయ్ ఠాకర్దా. ఆమె గాలిలో వస్తోన్న బంతి వేగాన్నీ నేలపై అది కదిలే శబ్దాన్నీ**




**అంచనావేస్తూ సునాయాసంగా ఫుట్‌బాల్ ఆడేస్తోంది. సాధనతో కొద్దికాలంలోనే అంతర్జాతీయ క్రీడాకారిణిగా నిలిచింది.**

గుజరాత్, సబర్‌కాంతా జిల్లాలోని రెహదా గ్రామంలో ఓ పేద కుటుంబంలో పుట్టింది నిర్మా. తండ్రి మనుభాయ్‌రైతు. తల్లి లఖుబెన్ గృహిణి. మనుభాయ్ పుట్టుకతోనే అంధురాలు. ఆమెకు చూపు తెప్పించడం కోసం ఆసుపత్రులన్నీ తిప్పారు. కంటిలోని రక్త నాళం దెబ్బ తినడంతో అది కష్టసాధ్యమని చెప్పారు వైద్యులు. దాంతో తీవ్ర వేదనకు గురయ్యారు తల్లి దండ్రులు. ఎలాగో గుండె దిటవు చేసుకుని చది వించాలని అనుకున్నారు. అందుకుని స్కూల్లో చేరుద్దామని తీసుకెళ్తే అంధులకి ప్రవేశం లేదన్నారు. గ్రామ సర్పంచి సిఫార్సుతో ప్రాథమిక పాఠశాలలో నిర్మాకు చోటిచ్చారు. స్కూల్లో తోటి విద్యార్థుల్లా బోర్డుపై అక్షరాలు చదవలేను. వినడం తప్ప రాయలేను. దీంతో చాలా ఇబ్బంది పడేదాన్ని. టీచర్ పాఠం చెబుతుంటే త్వరగా అర్థం చేసుకోలేకపోయేదాన్ని. దాంతో తోటిపిల్లలను అడిగి తెలుసుకుందామని ప్రయత్నించేదాన్ని. కానీ క్లాసులో వాళ్లెవరికీ నేనొకదాన్ని ఉన్నాన్న ఆలోచనే ఉండేది కాదు. కష్టంగా అనిపించేది. అప్పుడు నాలాంటి వారి కోసం నడుపుతున్న ఒక ఎన్జీవో గురించి కనుక్కున్నారు నాన్న. అది నా జీవితాన్ని ఊహించని మలుపు తిప్పింది అంటోంది నిర్మా.

**బ్రెయిలీ నేర్చుకున్నా.....** నిర్మా ఉండే గ్రామానికి 13 కిలోమీటర్ల దూరంలో 'నేషనల్ అసోసియేషన్ ఫర్ ద బ్లైండ్' అనే ఓ సేవాసంస్థ ఉంది. అంధులు, వైకల్యం ఉన్నవారికి చేయూతని అందిస్తోన్న ఆ సంస్థలో ఆమెను చేర్చాడు తండ్రి. అక్కడే బ్రెయిలీ నేర్చుకుంటూ చదువు కొనసాగించి పదో తరగతి పాసయ్యా. ఆ తర్వాత అహ్మదాబాద్ వెళ్లి చదువుకున్నా. గుజరాత్ యూనివర్సిటీ లో బిఏ పూర్తిచేశా. టీచర్ అవ్వాలనే కలతో బిఇడి చదువుతున్నా. మూడేళ్ల క్రితం నాన్న చనిపోతే, అమ్మ ఒంటరిగానే ఇంటి బాధ్యతలు చూసుకుంటూ నన్ను చదివిస్తోంది అంటుందీమె.

**ఫుట్‌బాల్ గురించి విని.....** కాలేజీలో తనలాంటి అంధ విద్యార్థి విష్ణు వఘేలా ఫుట్‌బాల్ ఆడుతున్నాడని తెలిసి, ఓసారి వివరాలు అడిగింది నిర్మా. ఫుట్‌బాల్ ఆడే విధానం నచ్చి, ఆసక్తి పెంచుకుంది. అప్పటివరకు ఫుడ్‌బాల్ గురించి తెలీదు.




విష్ణుని నేర్పమని అడిగారు. తీరా పాస్, కిక్ నేర్చుకున్నప్పుడు కిందపడి దెబ్బలు తగలడం, తోటి క్రీడాకారుడిని ఢీకొనడం జరిగేవి. కంగారు పడేదాన్ని, మొత్తమ్మీద ఎలాగో నానా కష్టాలూ పడి ఈ క్రీడలో శిక్షణ తీసుకున్నా. బాగా ఆడగలను అని నా మీద నాకు నమ్మకం వచ్చాక పోటీల్లో పాల్గొంటున్నా. మూడేళ్ల నుంచి పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఆడాను. రోజూ దాదాపు నాలుగైదు గంటలు ఆట ప్రాక్టీస్ చేస్తా. అందులో భాగంగా యోగా, రన్నింగ్, వర్కవుట్లు తప్పనిసరిగా ఉంటాయి అని చెబుతున్న నిర్మా. 'ద ఇంటర్నేషనల్ బ్లైండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ (ఐబిఎస్ఎ)' ఛాంపియన్‌షిప్‌లో అయిదు మ్యాచ్‌లు ఆడింది. మాతృదేశం తరపున ఇటీవల అంతర్జాతీయస్థాయి పోటీలకు ఇంగ్లండ్, జపాన్ వెళ్లింది. 'విమానమెలా ఉంటుందో కూడా తెలియని నేను విదేశాలకి వెళ్లడంకన్నా, దేశం కోసం ఆడుతున్నందుకు గర్వంగా ఉంది. ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాన్ని సాధించాలన్నదే నా లక్ష్యం అని చెబుతున్న నిర్మా కల నెరవేరాలని కోరుకుందాం.

## నేర్చుకుంటేనే గెలవగలం !

**తమ కలల్ని నెరవేర్చు కుంటూ కోరుకున్న ఉద్యోగంలో కుదురుకున్నా.. పదోన్నతులు అందు కోవడంలో కొందరు వెనకబడుతుంటారు. ఇలాంటప్పుడు పనితీరుని సమీక్షించుకోవడం చాలా అవసరం అదెలాగంటే..**

**లక్ష్యాలకు తగ్గ ప్రణాళిక:** ప్రతి ఒక్కరికీ కొన్నిన లక్ష్యాలు ఉండాలన్నది నిజమే అయినా.. వాటిని సాధించడానికి మీ దగ్గర సరైన ప్రణాళిక ఉందో లేదో చూసు కోండి. ఎందు కంటే విజయ తీరాలకు చేరిన వారందరికీ స్పష్టమైన ఆలోచన, ప్లాన్ తప్పనిసరిగా ఉంటాయి మరి. అదీ డాక్యుమెంటేషన్ అయి ఉండాలి. లేదంటే మీ ఆలోచనలన్నీ నీటి మీద రాతలే అవుతాయి. కాలంతో పోటీపడాలి:. ప్రణాళిక వేసుకోగానే విజయం మీ చెంతకి వచ్చేయదు. కాలంపై పట్టు, పనిపై అవగాహన కూడా ఉండాలి. ఎంత కష్టమైనా సరే, అనుకున్న గడువు కంటే ముందు చేయగలగాలి. ఇది ఒక్కసారిగా అలవడకపోవచ్చు. కానీ, ప్రయత్నిస్తే సాధ్యమే. ఎందుకంటే ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ కాలం కంటే వేగంగా పరుగెడితేనే గమ్యాన్ని చేరుకునేది.

**నేర్చుకోండి:** ఉద్యోగంలో చేరాం హమ్మయ్య అనుకుని సరిపెట్టేసు కోకండి. ఎప్పటికప్పుడు మార్కెట్ పోకడల్ని తెలుసుకుంటూ నైపుణ్యాలను ఒంట పట్టించుకోవాలి. ప్రముఖ సంస్థలు అప్పుడప్పుడూ శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తుంటాయి. అలాంటి వాటిని వినియోగించుకుని నైపుణ్యాలతో



పాటు జీవన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి.

**విశ్లేషించుకోండి..** చిన్న విజయానికే పొంగిపోవడం, వెనకబడి నప్పుడు కుంగిపోవడం సరికాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ మానసిక స్థైర్యాన్ని కోల్పోకూడదు. పొరపాటు జరిగితే కారణాలను నిశితంగా పరిశీలించుకోవాలి. విశ్లేషించుకుని.. మరోసారి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే పనిలో నైపుణ్యం సాధించడంతో పాటు పదోన్నతులూ అందుకోగలుగుతారు.

## ప్రతి ఒక్కరు భాగ్య సామ్యం కావాలి



సంబేపల్లి నవంబర్ 28 ప్రభాతవార్త

దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వాములు అవుదామని రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్‌గా కూనాసి సుబ్బరాజు యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్గా సుబ్బరాజు యాదవ్ కమిటీ సభ్యులు రెడ్డమ్మ, రఘునాధ, సీబీ బుజ్జమ్మ, వెంకటరమణ, ఆంజనేయులు అంజనమ్మ,నాగరాజ శర్మ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సోదరుడు నియోజవర్గపు నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, రాష్ట్ర పాల ఏకిరి చైర్మన్ కందూరి నాగేశ్వర నాయుడులు మాట్లాడుతూ దేవరాయ నల్ల గంగమ్మ ఆలయానికి ప్రాచీన చరిత్ర కలిగి ఉందన్నారు. చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ సుబ్బరాజు యాదవ్ మాట్లాడుతూ నాకు చైర్మన్ గా అవకాశం కల్పించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డికి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి మోర్యారెడ్డికి టిడిపి నాయకులకు కార్యకర్తలకు మండల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు నరసారెడ్డి అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి మదన్మోహన్ రెడ్డ రెడ్డయ్య యాదవ్ మండల టిడిపి అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి మాజీ ఉప మండలాధ్యక్షుడు పొత్తూరి రవీంద్ర నాయుడు టిడిపి నాయకులు కోటిరెడ్డి, మాదం బసిరెడ్డి నారా ప్రభాకర్ నాయుడు భయ్యా రెడ్డి పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందూ సమ్మేళన మహోత్సవం



పోరుమామిళ్ల రూరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని ఆదివారం వేణుగోపాలస్వామి గుడి దగ్గర నుండి పద్మావతి కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో కలసి ఆయన హిందు సమ్మేళన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు ప్రజలు కుల మత భేదాభిప్రాయాలు లేకుండా హిందూ సమ్మేళన కార్యక్రమానికి పాల్గొనడం అభినందనీయమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయన్నారు. ఇలానే ప్రతి ఒక్కరు ఐకమత్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కలసపాడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

కలసపాడులోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఆదివారం 1988 నుండి 1993 మధ్యకాలంలో 6వ నుండి 10వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి సుమారు 100 మంది పూర్వ విద్యార్థులతో పాటు,అప్పటి ఉపాధ్యాయులైన బి.సిద్దయ్య టి.మాలకొండయ్య, ఎం.ఏసుదాసు, ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గురువులను మెయిన్ గేటు నుండి పూలు చల్లుతూ పూర్వ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. తదనంతరం వేదిక పైన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులందరూ కార్యక్రమంలో బాల్యం నాటి మధుర స్మృతులను నెమరు వేసుకుంటూ పరిచయం చేసుకోవడం జరిగినది. తదనంతరం పాఠశాలకు సుమారు 50వేల రూపాయల విలువచేసే బీరువాలు, మైక్రోస్కోప్ ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.రమణయ్య,సైన్స్ ఉపాధ్యాయులు జి.చెన్నారెడ్డి,డి.గురప్ప లకు అందజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.రమణయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో కూడా పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ బ్యాచ్ లోని పూర్వ విద్యార్థులైన ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాకర్ల వెంకటరామిరెడ్డి,ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి,ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ బి.వి.రాజకిషోర్, హైకోర్టు సీనియర్ న్యాయవాది కాకర్ల చెన్నారెడ్డి,ఉపాధ్యాయుడు కేజే ప్రవీణ్ కుమార్, పూర్వ విద్యార్థులు తిరుపాల్ రెడ్డి,లక్ష్మి,సునంద,విజయలక్ష్మి రాజేశ్వరి,రోషిరెడ్డి,మార్కారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి,మోలాలి, ఓబయ్య,అబ్దుల్ ఖాదర్, బి.శేఖర్,నాయబ్ రసూల్, జెడ్.శ్రీనివాసులు,వెంకట సుబ్బారెడ్డి, రంగయ్య, బాలుడు, సదానంద్, సింగరయ్య, వెంకట్రామయ్య, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ రవి వ్యాఖ్యలు అర్థ రహితం

పులివెందుల, డిసెంబర్ 28 ,ప్రభాతవార్త :



బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలు మసిపూసిన మారడు కాయ లాగా ఉన్నాయని 2025 సంవత్సరంలో కూటం ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమని ఎక్కడ చూసినా అక్రమ మైనింగ్ దొంగతనాలు మాఫియా పెంచి పోషించిందని ప్రైవేటీకరణ పేరుతో దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నా యని పోలీసులను అడ్డుపెట్టుకుని తప్పుడు కేసులు పెడుతూ కక్ష సాధింపు చర్యలే టిడిపి నాయకుల ఆయుధమని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ వేముల జడ్పిటిసి భయప రెడ్డి, వేముల మండల ఇంచార్జ్ నాగేళ్ల సాంబశివారెడ్డి, ఒతూరు రసూల్ తదితర నాయకులు అన్నారు. పులివెందుల పట్టణంలోని స్థానిక వైసిపి కాంప్ కార్యాలయం నందు ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ మైనింగ్, ఇసుక మాఫియా, రేషన్ మాఫియా,జూదం, దొంగతనాలతో టీడీపీ నాయకులు జేబులు నింపుకున్నారనీ ,ఈ ఏడాది వేముల, వేంపల్లి మండలాల్లో అక్రమ మైనింగ్ యథేచ్ఛగా సాగింది,దాదాపు కోట్ల విలువ చేసే ముగ్గురాయి ని రాత్రి రాత్రే దోచుకొని కూటమి నాయకులు పంచుకోవడం జరిగిందనీ, ఎక్కడ చూసిన జూద స్థావరాలు,దొంగతనాలు చివరకు ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం కూడా అక్రమంగా రవాణా చేసుకొని ప్రజా ధనాన్ని దోపిడీ చేయడం జరుగుతోందనీ 2025 వ సంవత్సరం సాక్షాత్తు కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన జాతీయ వైద్య కమీషన్ పులివెందుల మెడికల్ కళాశాలకు ఇచ్చిన 50 సీట్లను కూడా రద్దు చేసి తమ జేబులు నింపుకోవడానికి కళాశాలను ప్రైవేట్ పరం చేయాలని చూస్తూ వందల మంది రాయలసీమ విద్యార్థుల కడుపు కొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. గతం లో ఏమీ మాట్లాడావో ఇప్పుడు ఏం మాట్లాడు తున్నావో తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అని, నీ స్నేహితుడు ఇచ్చిన స్క్రిప్ట్ చదివితే ప్రజల ముందు అపహాస్యం అవుతావని, సలహాలు ఇచ్చే నీ మిత్రుడు అన్ని విధాలా సంవృద్ధిగా ఉన్నాడంటే అది వైయస్ కుటుంబం చలువే అని అన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ఓబులవారిపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త



మండలంలో ఉన్న పలువు కంటి వైద్య శిబిరానికి గతంలో వైద్యం చేయించుకున్న వారు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు మండలాల నుంచి పుల్లంపేట, పెనగలూరు, చిట్వేలి, కోడూరు ప్రాంతాల నుంచి కంటి వైద్య బాధితులు మెరుగైన వైద్యం కోసం రైల్వేకోడూరులోని టిడిపి కార్యాలయంలో ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న ఈ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ రూపానంద రెడ్డి మరియు ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు వైద్య చేయించుకున్న బాధితులతో ముచ్చటించి, కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు. కూటమి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ పై దాడి

మదనపల్లి క్రైమ్ డిసెంబర్ 28 ప్రభాతవార్త.

మాజీ సర్పంచ్ పై కొందరు యువకులు దాడి చేశారు. ఈ సంఘటన ఆదివారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితుడు తాలూకా పోలీసుల కిచ్చిన ఫిర్యాదు మేరకు.. కోటవారిపల్లి మాజీ సర్పంచి రాజా మదనపల్లె నుంచి స్వగ్రామానికి కారులో బయల్దేరాడు. మార్గమధ్యంలోని ఈశ్వరమ్మ కాలనీ వద్ద కొంతమంది యువకులు కారుకు అడ్డు వచ్చి గొడవ చేశారు. దీంతో మాజీ సర్పంచి కారు దిగి బయటకు రాగానే వాగ్వాదానికి దిగి మూకుమ్మడిగా దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దాడికి పాల్పడ్డవారిపై తగుచర్యలు తీసుకోవాలని, ఎస్సై చంద్రమోహన్ కు గ్రామస్తులతో కలసి మాజీ సర్పంచి రాజా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారించి కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## సర్వేయర్ల యూనియన్ డివిజన్ సెక్రటరీగా శరత్‌కుమార్

కలికిరి, డిసెంబరు 28, ప్రభాతవార్త:



ఏపీఎస్ ఈఈ ఎంప్లాయిస్ అసోసియేషన్ డివిజన్ సెక్రటరీగా మండలంలోని గుట్టపాలెం పంచాయతీ సర్వేయర్ శరత్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల పీలేరులో ఏపీఎస్ ఈఈ ఏ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గ ఎంపిక జరిగింది. ఇందులో సర్వేయర్ శరత్‌కుమార్‌ను ఎంపిక చేస్తూ చక్రపాణి నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్ మాట్లాడుతూ సర్వేయర్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనను డివిజన్ సెక్రటరీగా నియమించడానికి సహకరించిన ఉద్యోగస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ సెక్రటరీగా ఎంపికైన శరత్‌కుమార్‌ను కలికిరి మండల సర్వేయర్ రెడ్డప్ప, సర్వేయర్లు అభినందించారు. అతని ఎంపిక పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## వేగవంతంగా కల్వర్టు నిర్మాణ పనులు

కలికిరి, డిసెంబరు 28, ప్రభాతవార్త:



కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో కల్వర్టు నిర్మాణ పనులు కలికిరి మేజర్ పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రెడ్డివారి యోగేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వేగవంతంగా జరుగుతున్నాయి. కలికిరి-కలకడ రోడ్డు మార్గంలో నీరు ప్రవహిస్తూ రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను పంచాయతీ ఈవో అశోక్, మేజర్ పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రెడ్డివారి యోగేష్‌రెడ్డి ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి ఆర్‌అండ్‌బీ అధికారులకు కల్వర్టు నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని ఆదేశించారు. అనుమతి మంజూరు చేయడంతో ప్రజల సౌకర్యార్థం పనులు వేగవంతం చేశారు.

## రామకోటి నామస్మరణతో మారుమోగిన...

కలికిరి, డిసెంబరు 28, ప్రభాతవార్త:



మండలంలోని మేడికుర్తి పంచాయతీ ఎద్దులవారిపల్లి గ్రామంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు రామకోటి నామస్మరణతో ఎద్దులవారిపల్లి మారుమోగింది. గ్రామానికి చెందిన వై.చిన్నరెడ్డప్ప, అదే గ్రామానికి చెందిన రెడ్డిశేఖర్‌లు రామకోటి కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన రెడ్డిశేఖర్ దైవభక్తుడు. రెడ్డిశేఖర్ సతీమణి సురేఖ ఎంతో కష్టపడి చదవడంతో పాటు దైవ సహకారం అందడంతో ఇటీవల ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం వచ్చింది. దీంతో రెడ్డిశేఖర్ తమ గ్రామంలోని రామాలయంలో రామకోటి నిర్వహించడంతో మారు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళా భక్తులు, కోలాట కళాకారులు అధిక సంఖ్యలో హాజరై రామకోటి నామస్మరణ చేశారు. దీంతో గ్రామంలో రామకోటి నామస్మరణతో మారుమోగింది.

## ప్రజల సమస్యలపై వినతి పత్రాలు

తొండూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త :



తొండూరు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తొండూరు మండల తహసిల్దార్ బి. రామచంద్రుడు తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన ద్వారా తెలుపుతూ గ్రీవెన్స్ కార్యక్రమానికి పులివెందుల ఆర్డీవో చిన్నయ్య హాజరవుతారని, మండలంలోని గ్రామాల ప్రజలు, రైతులు తమ సమస్యలను నేరుగా ఆర్డీవో కు అర్జీల రూపంలో తెలియజేయవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వారి యొక్క భూ సమస్యల గురించి వారి యొక్క అభిప్రాయాలను అర్జీల రూపంలో ఇచ్చి పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలుసుకోవచ్చునని తద్వారా మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొని తమ యొక్క సమస్యల గూర్చి తెలుపుకోవాలన్నారు.

## మాకు రక్షణ కల్పించండి : బాధితులు మొర

రైల్వేకోడూరు డిసెంబర్ 28(ప్రభాతవార్త )

మండలంలోని తులసి స్కూల్ సమీపంలో భూమి ఉన్న యజమానులు తమ భూముల్లోకి వెళ్లాలంటే ప్రక్కనే ఉన్న అరుంధతిలు నిత్యం మరణాయుధాలతో దాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని బాధితులు తులసి, సుబ్బారెడ్డి, కరిమున్‌లో తెలిపారు. ఆదివారం స్థానిక బత్యాల భవన్లో 110 మందిచే విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గత 20 సంవత్సరాలుగా సర్వహక్కులు కలిగిన మా భూమిలోకి వెళ్లాలంటే నిత్యం అరుంధతిలు ఆడ మగ తేడా లేకుండా దాడులు చేయడం అందులో 8 మందిని తీవ్రంగా కొట్టినట్లు బాధితులు ఆరోపించారు. తమకు ఆ భూముల్లో సర్వహక్కులు ఉన్నాయని కేవలం కొంత డబ్బులను ఇవ్వాలని నిత్యం వేధిస్తున్నారన్నారు. దీనిపై తాసిల్దార్ అమర్నాథ్ సీఐ శ్రీనివాసులు ప్రత్యేక చొరవ చూపి బాధితులకు న్యాయం చేయాలని లేకుంటే తమకు ఆత్మహత్యా శరణ్యమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా సంబంధిత ఉన్నతాధికారులు చొరవచూపి భూములను బాధితులకు అప్పజెప్పాలని కోరుతున్నారు.



## నరసింహులు మృతి ఉద్యమానికి తీరని లోటు

జమ్మలమడుగు, డిసెంబరు 28, ప్రభాతవార్త:



గత నెల 16న రోడ్డు ప్రమాదం జరిగి వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందిన జమ్మలమడుగు ఎంఎస్పీ సీనియర్ నాయకుడు సుబ్బగాళ్ల నరసింహులు మాదిగకు నివాళులు అర్పిస్తూ ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సంతాప సభను ఏర్పాటు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 2వ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మంగదొడ్డి సింగరయ్య, ఏపీ జెన్‌కో ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చిన్నయ్య, ఎంఈఎఫ్ అధ్యక్షులు బాల ఓబయ్య, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బిర్రు సంతోష్, దళిత నాయకులు మేకల ఆంజనేయులు, చిన్న గురప్ప, బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు నల్లప్ప, ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.బాలయ్య, ఎంఈఎఫ్ నాయకులు ఎన్‌సీ ఓబులేసు, ఎంఈఎఫ్ నాయకులు ఎన్‌సీ ఓబులేసు, పుల్లయ్య, ఎంఎస్పీ నాయకులు బొంతల ఓబులేసు, శివ రాముడు, ఎమ్మార్పీఎస్ నాయకులు హరి కృష్ణ, జ్ఞానేష్, మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు చందు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గీతా మందిరంలో ఉత్తర ద్వార దర్శనం

నందలూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అరవపల్లి ఉన్న గీతా మందిరంలో భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం కల్పించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పర్వదినాన్ని పురస్కరించుకుని గీతా మందిరంలో శ్రీకృష్ణుడు రుక్మిణి, సత్యభామ సమేతంగా భక్తులకు దర్శనమివ్వనున్నారని తెలిపారు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## రాజ్యాంగానికి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి వల్లే ప్రమాదం

### సిపిఐ సెంట్రల్ కమీషన్ ఛైర్మెన్ నారాయణ

మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :



భారత రాజ్యాంగానికి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి వల్లే ప్రమాదమని సిపిఐ సెంట్రల్ కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ డాక్టర్ కె.నారాయణ, మాజీ హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్యలు తెలిపారు. సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా పట్టణంలోని శ్రీక్రిష్ణ పంక్షన్‌హాలు నందు భారత రాజ్యాంగం పరిరక్షణ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపినే ప్రమాదమని, దేశ సంపదను కార్పోరేట్ ముసుగు వేసుకొన్న దొంగలకు అప్పగిస్తున్నారని, సహజవనరులను నాశనం చేస్తున్నారని, ప్రశ్నించేవారిని బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నారన్నారు. హిందూ తత్వం పేరుతో రాజకీయాలు చేస్తూ విద్వేశాలు రెచ్చగొడుతున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత లౌకిక ప్రజాస్వామిక వాదులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మహేష్, క్రిష్ణప్ప, కార్యవర్గ సభ్యులు సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, చిన్నయ్య, వెంకటేష్, మాదవ్, రెడ్డిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై సిపిఐ నారాయణకు విన్నపం

మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :




విన్నవిస్తున్న దృశ్యం

పట్టణంలోని కదిరిరోడ్డులో ఉన్న సర్వే నెంబర్ 130, 144లో జామియా మసీదు కమిటి సభ్యుల పేరుతో అక్రమ నిర్మణాలు చేపడుతున్నారని సిపిఐ కేంద్ర కమీషన్ ఛైర్మెన్ కె.నారాయణకు భూ హక్కుదారులుగా పేర్కొంటున్న ఎం.శంకర్‌రెడ్డి విన్నవించారు. ఆదివారం మదనపల్లెకు విచ్చేసిన సిపిఐ నారాయణకు ఆయన జామియా వసీదు కమిటి పేరుతో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సర్వేనెంబర్‌లో భూమికి సంబంధించి వక్ఫ్‌బోర్డుకు తమకు హైకోర్టులో కేసు జరుగుతోందన్నారు. అయితే అక్రమ నిర్మాణాలపై వక్ఫ్‌బోర్డు అధికారులు కాని, మున్సిపల్ అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మైనార్టీ సంక్షేమశాఖ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర వక్ఫ్ బోర్డు సిఈఓలకు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోకుండా ఉంటున్నారన్నారు. ఈ భూమికి సంబంధించి జామియా కమిటీ సభ్యులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కోర్టులో ఎప్పటికైనా ఈ భూమి తమకే దక్కుతుందన్నారు. సిపిఐ ద్వారా కూడా న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.

## సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో స్కూటర్ ర్యాలీ

మదనపల్లె, డిసెంబర్ 28 ప్రభాతవార్త :




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరీంద్రనాథ్‌శర్మ ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. పట్టణంలోని జిల్లా ఆసుపత్రి నుంచి బెంగుళూరు బస్టాండు, అవెన్యూరోడ్డు, సుందరయ్యసర్కిల్, సిటిఎం రోడ్డు మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. ఈ సందర్బంగా ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ అఖిలభారత మహాసభలు రాష్ట్రంలో తొలిసారి జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తారని తెలిపారు. జనవరి 4న జరిగే బహిరంగసభలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు రఘునాథ్, మధురవాణి, రామక్రిష్ణ, గంగాదేవి, రాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడే వారంతా అర్బన్ నక్సలైట్లే

ప్రొద్దుటూరు డిసెంబర్ 28 ప్రభాతవార్త



బ్యాంకులలో వేల కోట్ల రుణాలు తీసుకుని ఎగవేసిన వారంతా దేశభక్తులుగా రాజ్యాంగం హక్కుల కోసం పోరాడే వారంతా అర్బన్ నక్సలైట్లనే ముద్ర వేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా గొంతుకలను నొక్కేస్తున్నాయని పౌర ప్రజాస్వామ్యపు హక్కుల సంఘాలు నేతలు విమర్శించారు. ఆదివారం స్థానిక సృజన సామాజిక వేదిక కార్యాలయంలో జనవరి 10న తిరుపతిలో జరిగే పౌరహక్కుల సంఘం 20 రాష్ట్ర మహాసభల పోస్టర్స్‌ను ప్రజాసంఘాల నేతలు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసమ్మతి, ధిక్కారమనేవి ప్రజాస్వామ్య సంస్కృతిలో భాగం అన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి ఫ్యాసిస్టు పాలకులకు ఇవి ఎంత మాత్రం గిట్టవని అందుకే ప్రజాస్వామ్య వాదులను నక్సలైట్లు టెర్రరిస్టులను ముద్ర వేసి దేశంలో అనేక చోట్ల పెరుగుతున్న అసమ్మతిని దిక్కార భావనలను క్రూరంగా అణచివేస్తున్నారన్నారు. విద్వేష రాజకీయాలు సాగిస్తున్న కేంద్ర పాలకులు తీరును ప్రజాస్వామిక వాదులు అందరూ ప్రశ్నించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయకార్య దర్శి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు లెక్చరర్ సురేష్‌బాబు, దళిత సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మురళి, జన విజ్ఞాన వేదిక కార్యదర్శి రాజేష్, సిఎంఎస్ పద్మ, విరసం వరలక్ష్మి, విద్యావంతుల వేదిక ఎస్పీ మహమూద్ పీకేఎస్ శ్రీనివాసులురెడ్డి, నాగేంద్ర బి ఎస్ ఎస్ జై చంద్ర, వెంకటరెడ్డిలు మహిళా శక్తి వడ్ల లక్ష్మీదేవి, ఆర్వీఎస్ హరిత తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శిగా హేమలత

రామసముద్రం డిసెంబర్ 28 ప్రభాతవార్త



ఉపాధ్యాయ వృత్తికి ఏ విధంగా ప్రాధాన్యత ఇస్తున్నారో, ఆ విధంగానే తను పనిచేస్తున్న యూనియన్ బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారు. ఒకపక్క విద్యార్థులకు చక్కటి విద్యాబోధన, మరోపక్క ఫెడరేషన్ కు సేవ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ ఉపాధ్యాయురాలు ఏ స్కూల్లో పనిచేసిన ఆ పాఠశాల అభివృద్ధికి కష్టపడే తత్వం. తను కొనసాగే యూనియన్ లో ఆమె కష్టాన్ని గుర్తించి మండల స్థాయి నుండి, జిల్లాస్థాయి వరకు కీలక పదవుల్లో నియమించారు. ఆ ఉపాధ్యాయురాలే ఎం. హేమలత. రామసముద్రం మండల కేంద్రమైన తూర్పు పాఠశాలలో హెచ్ఎంగా హేమలత విధులు నిర్వహిస్తుంది. ఈమె యూనియన్ కోసం అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లాస్థాయిలో కీలకమైన ప్రధాన కార్యదర్శి పదవిని కట్టపెట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన హేమలతకు ఆ యూనియన్ నుండే కాకుండా తోటి ఉపాధ్యాయులు స్వాగతిస్తూ హర్షం తెలుపుతున్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

ముద్దనూరు,డిసెంబర్ 28, ప్రభాతవార్త:



కడప జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక సీఐ నగేష్ బాబు మండలంలోని రౌడీషీటర్లకు పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల దృష్ట్యా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడి ముఠా కక్షలు ఫ్యాక్షను ప్రోత్సహించిన గొడవల సృష్టిస్తే అటువంటి వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పరిచి కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. మీకు ఏ సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకొని వచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రంగా
# రాయచోటినే కొనసాగించాలి


గాలివీడు, డిసెంబర్ 28(ప్రభాతవార్త):



అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగించాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి వెంకటశివారెడ్డి కోరారు. ఆదివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగిస్తామని 2024 ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీని తప్పకుండా అమలు చేయాలని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి వెంకటశివారెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే రాయచోటిలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం సహా కీలక ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేయబడిన పరిస్థితుల్లో, వాటిని మరో చోటికి తరలించడం అంటే ప్రజాధనాన్ని నీళ్లలో పోసినట్లేనని ఆయన అన్నారు. ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి అసలైన బలమని గుర్తించాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజాస్వామ్యానికి అర్థమే ఉండదని, రాయచోటినే అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగించాలనే అంశంపై ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## మానవతకు రెండు బాడీఫ్రీజర్లు విరాళం


గాలివీడు, డిసెంబర్ 28(ప్రభాతవార్త):



గాలివీడు మానవతా శాఖకు కె.జయరాంరెడ్డి, టంటం రామకృష్ణారెడ్డి మానవత సేవలకు గుర్తుగా రెండు బాడీఫ్రీజర్ బాక్సులను విరాళంగా అందజేశారు. మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ గాలివీడు శాఖ ఆధ్వర్యంలో శనివారం జడ్పీ బాలుర హైస్కూల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మానవత సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి (రిటైర్డ్ ప్రిన్సిపల్) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత గాలివీడు శాఖ వద్ద ప్రస్తుతం మొత్తం ఐదు బాడీఫ్రీజర్లు అందుబాటులో ఉన్నాయని, అవసరైన గ్రామాలకు వీటిని ఉచితంగా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు చంగల్‌రాజు, ఛైర్మన్ సుబ్బారెడ్డి, కన్వీనర్ కె.శివారెడ్డి, మాజీ అధ్యక్షులు కుడుముల రామకృష్ణారెడ్డి, ఆర్థిక కార్యదర్శి శంకర్, టివి రమణారెడ్డి, మనోహర్‌రెడ్డి, దామోదర్, రవిచంద్ర సీబీఎస్ఈ, గౌతం ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ సింటో ఇమ్మానెయుల్, లక్కిరెడ్డిపల్లి, రాయచోటి మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మానవతా సంస్థ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ వెంటనే పునరుద్ధరించాలి :

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త



స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ప్రముఖ న్యాయవాది సివి సురేష్, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ టిడి వరుణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వంటేరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాటిన సిపిఎస్ రద్దు పోరాటమనే విత్తనమే నేడు సిపిఎస్ ఉద్యోగులకు గ్రాటిట్యూడ్ మరియు ఫ్యామిలీ పెన్షన్లను సాధించి పెట్టింది ఈ సంఘ పోరాటం వల్లనే 2003 డీఎస్సీ వారికి త్వరలో పాత పెన్షన్ అమలు జరిగి తీరుతుందని తెలిపారు. ప్రముఖ న్యాయవాది సివి సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ అమలులో న్యాయ సంబంధమైన సహాయాన్ని అందించడానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంఘం మొదలుపెట్టినప్పటి నుంచి తాను ప్రత్యక్షంగా సిపిఎస్ ఉద్యోగుల పోరాటాన్ని గమనిస్తూనే ఉన్నానని అతి త్వరలో వారందరికీ పాత పెన్షన్ అమలు కావాలని ఆకాంక్షించారు. ఏపీ సిపిఎస్ ఈఏ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్ఆర్ వెంకట జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన్ సంవత్సరంలో అయినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి హరేంద్ర, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి హుస్సేన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పీరా చాంద్బాషా, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోరకలి బాల జోజప్ప, చౌడం చౌడయ్య, మహమ్మద్ రిజ్వాన్ అలీ, మురళి మోహన్, రాఘవేంద్ర, కురుకుటి సుధాకర్, పాలుబోయిన పుల్లయ్య ,కౌశిక్ సానా వెంకటరమణయ్య, సానం ఈశ్వర్ రెడ్డి ,చంద్రఓబుల రెడ్డి ,సుబ్బారెడ్డి, గండికోట బాబా, జహీర్ అబ్బాస్, ఫయాజ్ హుస్సేన్, మధు, రామిరెడ్డి, పాలిటెక్నిక్ ఆల్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పంగా సురేంద్రనాథ్ రెడ్డి, నాగేంద్రారెడ్డి, సచివాలయ సంఘ ఉద్యోగులు కిరణ్ ,పీరయ్య, స్వరూప్ కుమార్, నల్లం ఆంజనేయులు, కాంట్రాక్టు లెక్చరర్ అసోసియేషన్ పోలు నాగేంద్రారెడ్డి, రాష్ట్ర సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు పంజగల మధుసూదన బాబు, గండికోట షేక్షావలి పాల్గొన్నారు.

## నల్లారి సోదరులను కలిసిన గుర్రంకొండ టిడిపి శ్రేణులు

పీలేరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

గుర్రంకొండ మండలంలో ఆదివారం గుర్రం కొండకు చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మరియు బీజేపీ నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిలను నగిరిపల్లి గ్రామంలో ఉన్న వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుర్రంకొండ మండలంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలు, అభివృద్ధి అవసరాలపై చర్చించారు. ముఖ్యంగా బీజేపీ నాయకుడిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుంటే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని తెలిపారు. గుర్రంకొండ గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా సాధ్యమైన సహాయాన్ని అందించేందుకు తన వంతు కృషి చేస్తానని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చినట్లు టిడిపి శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఎస్.ఎల్.టి. బాబ్జాన్, రాజంపేట పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షులు దద్దల హరిప్రసాద్ నాయుడు, మాజీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ఎం.డి. జమీర్ ఖాన్, పర్వేజ్ అహ్మద్, ఇస్మాయిల్ (చింటూ) తదితరులు పాల్గొన్నారు.



## దేశాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

వేంపల్లి: డిసెంబర్ 28 ప్రభాతవార్త



దేశాభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తో మాత్రమే సాధ్యమని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డీ తులసి రెడ్డి అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని వేంపల్లిలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28వ తేదీన ఏవో హ్యూమ్ కన్వీనర్‌గా, ఉమేష్ చంద్ర బెనర్జీ తొలి అధ్యక్షునిగా బాంబేలో 72 మంది ప్రతినిధులతో భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భవించి ఇంతింతై వటుడింతై అన్నట్లు నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక,లౌకిక, సామ్యవాద పార్టీగా విస్తరించిందన్నారు. రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన చారిత్రిక ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఇందుకోసం కాంగ్రెస్ శ్రేణులు అంకితభావంతో కృషి చేయాలని తులసి రెడ్డి పిలుపుచ్చారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లి మండల శాఖ అధ్యక్షులు బీగాల రామకృష్ణ చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు, బద్రి, రాఘవయ్య, రవి వేమయ్య వినయ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్షునికీ ఘన సన్మానం

వేంపల్లె: డిసెంబర్:28 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డిని, ఆ పార్టీ సీనియర్ నేత దేశం వెంకట సుబ్బారెడ్డి సన్మానించారు. ఆ మేరకు భూపేష్ ని కలిసి శాలువ కప్పి, అధ్యక్ష పదవిపై శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడు భూపేష్ సుబ్బారామి రెడ్డి అధ్యక్షతన గెలుపే లక్ష్యంగా కలిసి కట్టుగా పని చేస్తామని, టిడిపి విజయ ఢంకా మోగిస్తామని అభిప్రాయం వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబు నైతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనపై అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, అభివృద్ధి, సంక్షేమమే దిశగా కూటమి పాలన కొనసాగుతుందని వెల్లడించారు.

## శ్రమ జీవుల పాలిట వరం విబిరామ్‌జి ఉపాధి హామీ చట్టం

వేంపల్లి: డిసెంబర్ 28 (ప్రభాత వార్త)



శ్రమజీవుల పాలిట వరం విబి రామ్ జి ఉపాధి హామీ చట్టం అని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆదివారం వేంపల్లి లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కర్షకుల సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకుని 100రోజుల పనిదినాలను 125లకు పెంచిందన్నారు. దీనిద్వారా గ్రామాల్లో శాశ్వత ఆస్తులు సృష్టిస్తూ గ్రామ స్వరాజ్యం దిశగా ముందడుగు వేస్తుందన్నారు. గ్రామీణ ప్రజలకు వేతనాలతో పాటు గ్రామాల్లో గ్రామ మౌలిక సదుపాయలతో అనుసంధానం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులు ఎలా ఉన్నా అభివృద్ధి అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తీవ్రంగా శ్రమిస్తున్నారని చెప్పారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

పీలేరు డిసెంబర్ 28 ప్రభాతవార్త:



పీలేరు మండలం, తలుపులలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మహిళల నుంచి విశేష స్పందన లభించిందని పీలేరు మాధవి హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం తలుపుల గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో 100 మందికి పైగా మహిళలు పాల్గొని, ఉచిత వైద్య పరీక్షలు, చికిత్స, మందులు పొందారు. మాధవి హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ఏ. మాధవి స్వయంగా మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. మాధవి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, అవగాహన లోపం కారణంగా అనేక మంది దంపతులు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలను గుర్తించలేక సంతాన సమస్యలతో బాధపడుతున్నారని, వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లే ఆర్థిక, రవాణా సౌకర్యాలు లేని గ్రామీణ ప్రజలకు చేరువగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## తండ్రి కడచూపు కోసం...

కురబలకోట డిసెంబర్ 28 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు ఆదివారం మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు కురబలకోట గ్రామకస్బాప్ చెందిన కాసుల రెడ్డి భాష కుమారుడు కాసుల తన్వీర్ 24 మూడు రోజుల క్రితం ద్విచక్ర వాహనంలో మదనపల్లికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో గౌని వారి పల్లి వద్ద దివెందేరును ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన తన్వీరును మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో ప్రథమ చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్సలు పొందుతూ ఆదివారం మృతి చెందాడు. శవ పరీక్ష నిర్వహించి తన్వీరు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. మృతుడు తండ్రి సౌదీ అరేబియాలో జీవనోపాధి నిమిత్తం వెళ్ళాడు. తండ్రి రాక కోసం కుమారుడు మృతదేహాన్ని ఇంటివద్ద ఉంచారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మానవత సేవలు ప్రశంసనీయమని

పీలేరు డిసెంబర్ 28 ప్రభాతవార్త:



పీలేరు మానవత చేస్తున్న సామాజిక సాంఘిక సేవలు ప్రశంసనీయమని పీలేరు రౌద్రాల అంకాలమ్మ గుడి అధ్యక్షులు కె రామకృష్ణారెడ్డి తెలిపారు. మానవత నెలవారి సమీక్ష సమావేశం కార్యదర్శి శెట్టి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన చైర్మన్ వి .రామచంద్ర ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మానవత చేస్తున్న ఫ్రీజర్ బాక్స్ వితరణ, శాంతి రథం వితరణ, బీదలకు,రోగగ్రస్థులకు ఆర్థిక సహాయం, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ వివిధ సేవా కార్యక్రమాలు ప్రసంసనీయంగా ఉన్నాయని, అవి మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. మానవత చేస్తున్న సేవలో ముఖ్యంగా సిమెంట్ బెంచీలు ఏర్పాటు చాలా మంచి కార్యక్రమం అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కో చైర్మన్ కృష్ణమూర్తి ,కోశాధికారి జగన్మోహన్ ,డైరెక్టర్ పోతంశెట్టి రమేష్ ,కన్వీనర్ య్యర్రసెట్టి వెంకటరమణ సభ్యులు వై వెంకటరమణ రెడ్డి, జి వి రమణ సి రామమూర్తి ,ఆర్ విజయ మహేష్ ,పోస్ట్ జీ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

